క్లుప్తంగా

విద్యార్థుల వనసందర్శన



విద్యార్థులతో ఉపాధ్యాయులు, అటవీ అధికారులు

నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు శుక్రవారం మంచిప్ప రిజర్వ్ ఫారెస్టును సందర్శించారు. ఉపాధ్యాయులు, అటవీ అధికారులు విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ లలిత, రాజేశ్వరి, సురేందర్, రాధ, ఉద్యశీల, కిరణ్‌కుమార్, అటవీ శాఖ అధికారులు సాయికుమార్, సురేశ్‌కుమార్, శశిధర్, ప్రవీణ్, సంతోష్, రవి పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కంఠేశ్వర్‌లో ఉన్న మాల సంఘ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య, సభ్యులు అడిషనల్ కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సంఘానికి సంబంధించిన స్థలంలో ఓ వ్యక్తి ఆక్రమించే ప్రయత్నంలో భాగంగా సంఘ సభ్యులపై కేసు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో వినయ్, బట్టి గంగాధర్, దయానంద్, సిర్పూర్ రాజు, శివరాజ్, సల్ల బాలయ్య, బొడ్డు నర్సింగ్ రావు, జనార్దన్, ప్రమోద్, సజన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా

ధర్పల్లి: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు డీఈ ఉత్తమ్ జాడే అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో లోవోల్టేజీ సమస్య తలెత్తకుండా నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీ శ్రీనివాస్, సబ్ ఇంజినీర్ గౌతమ్ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో రహస్యంగా విడుదల చేసిన అతిథి అధ్యాపకుల ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘురాం, అంజలి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తెయూ రిజిస్ట్రార్ ఎం యాదగిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంజయ్, అజయ్, గౌతమ్, విజయ్, దినేశ్ పాల్గొన్నారు.

వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు రాయల సుభాశ్ చంద్రబోస్ వర్ధంతి సభ వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ.. ఖమ్మంలో ఈ నెల 9న నిర్వహించే రాయల 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేశ్, సాయారెడ్డి, లింబాద్రి, రమేశ్, కిశోర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం క్యాలెండర్..

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్, నేరేళ్ల శ్రీను, సర్దార్, బీరేందర్ సింగ్, జి చైతన్య కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలి

నిజామాబాద్ అర్బన్: విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలని డీఈవో అశోక్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఓ గార్డెన్ గార్డెన్‌లో నిర్వహించిన సెయింట్ జేవియర్ పాఠశాల వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరసింహరావు, లతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా పోలీస్ గేమ్స్‌కు వెంకటేశ్ ఎంపిక



వెంకటేశ్

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆలిండియా పోలీస్ గేమ్స్‌కి ఎంపిక య్యారు. త్వరలో హర్యాణాలో నిర్వహించే జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో వెంకటేశ్ పాల్గొననున్నారు. వెంకటేశ్ ఏఆర్ కానిస్టేబుల్‌గా నిజామాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అతని ఎంపికపై పాఠశాల పీడీలు యాదగిరి, మధు హర్షం వ్యక్తం చేశారు.

అక్క సబ్ కలెక్టర్.. చెల్లి యాంకర్



అరుగుల స్నేహ, సబ్‌కలెక్టర్



అరుగుల సుప్రియ, యాంకర్

నిజామాబాద్ సిటీ: తెలిసీ తెలియని వయస్సులోనే తండ్రి వదిలివెళ్లినా తల్లి మాత్రం మొక్కవోని దీక్షతో తనకున్న ఇద్దరు ఆడపిల్లలను చదివించింది. ఉన్నత స్థానాల్లో చూడాలనుకున్న ఆ తల్లి ఆశలను కూతుళ్లు సైతం సాకారం చేశారు. పెద్ద కుమార్తె అరుగుల స్నేహ యూపీఎస్సీ పరీక్షలల్లో విజయం సాధించారు. 2025లో ఐఏఎస్ శిక్షణ పూర్తి చేసుకొన్న ఆమె ప్రస్తుతం బర్గారా జిల్లా పదంపూర్ సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అక్కకు తగ్గ చెల్లి అనిపించుకుంటోంది అరుగుల సుప్రియ. తనకు ఇష్టమైన మ్యూజిక్‌లో డిగ్రీ చేశారు. ఆన్‌లైన్‌లో సంగీత పాఠాలు బోధిస్తూ, మరో అభీష్టమైన యాంకరింగ్ చేస్తూ సంపాదిస్తున్నారు. అక్కకు ఆర్థికంగా తోడుగా నిలిచారు. తల్లి ఆశలు నెరవేర్చిన ఇద్దరు అక్కాచెల్లెల్లు నేటి మహిళలకు ఆదర్శనీయం.

జయహో మహిళ

- అన్ని రంగాల్లోనూ సత్తాచాటుతున్న అతివలు
- రక్షణ కవచాలుగా అనేక చట్టాలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తాను అబల కాదు.. సబల, సాహసి అని నిరూపిస్తున్నది మహిళ. కష్టాలను భరిస్తూ, వేధింపులను ధైర్యంగా ఎదుర్కొంటున్నది. కన్నీళ్లు పెట్టుకోవడం కాదు.. అవసరమైతే కన్నెర్రజేస్తున్నది. పిరికితనం వదిలి పిడికిలి బిగిస్తున్నది. నేలవైపు తలవాల్చి నడవడం కాదు, నింగికి నిచ్చెన వేస్తున్నది. ఆకాశంలో సగమై, అవనిలో అర్ధభాగమై నడుస్తున్నది. పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. జగతిలో తాను లేని చోట లేదని రుజువు చేస్తున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలు నిత్య జీవితంలో ఎదుర్కొన్న ఎన్నో సవాళ్లను, అనుభవాలను 'సాక్షి'తో పంచుకున్నారు.

కొత్త టెక్నాలజీతో ఆర్థిక పురోగతి



కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ చేస్తున్న ఆరెటి దివ్య

నిజామాబాద్ సిటీ: కొత్త టెక్నాలజీతో ఆర్థిక పురోగతి సాధిస్తున్నారు గాజుల్‌పేటకు చెందిన ఆరెటి దివ్య. డిగ్రీ చదివిన ఆమెకు బట్టలు కుట్టడం, ఎంబ్రాయిడరీ అంటే అమిత ఆసక్తి. మహిళా సంఘం నుంచి రూ.2 లక్షల రుణం పొంది, తన మిత్రురాలు బొడిగె సమతతో కలిసి రూ.6 లక్షల వ్యయంతో కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ కొనుగోలు చేశారు. అన్ని ఖర్చులు పోనూ ప్రతి నెలా రూ. 20 వేలకు పైగా ఆదాయం వస్తున్నట్లు ఆమె తెలిపారు.

ప్రతి శుక్రవారం ఉచిత ఓపీ



డాక్టర్ బండారి విజయలక్ష్మి

నిజామాబాద్‌నాగారం: పేద రోగులకు ప్రతి శుక్రవారం ఉచిత వైద్య సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ బండారి విజయలక్ష్మి. వైద్యం పరంగా పేదలు పడుతున్న కష్టాని గుర్తించిన ఆమె 2018 నుంచి తన ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా రోగులతో పాటు వారి వెంట వచ్చే సహాయకులకు, బంధువులకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ప్రతి శుక్రవారం 120 నుంచి 150మంది వరకు రోగులు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు.

నర్సరీతో ఆర్థిక స్వావలంబన



న్యాల్‌కల్‌రోడ్డులోని ఎంఎస్‌ఆర్ నర్సరీ



మాధవి, ఎంఎస్‌ఆర్ నర్సరీ నిర్వాహకురాలు

నిజామాబాద్ సిటీ: నర్సరీ నిర్వహిస్తూ మగవారికి దీటుగా నిలుస్తున్నారు మోనాజి మాధవి. జిల్లాకేంద్రంలోని చంద్రానగర్‌కు చెందిన మాధవి భర్త శ్రీనివాస్‌రెడ్డి సహకారం, మహిళా సంఘం నిధులతో కలిపి ఎంఎస్‌ఆర్ నర్సరీ నిర్వహిస్తున్నారు. నర్సరీ నిర్వహణ కోసం సీడీఎంఏ హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. 2020లో రెండు వేల మొక్కలతో ప్రారంభించిన నర్సరీ నేడు లక్ష మొక్కలను పెంచుతున్నారు. మగవారికి దీటుగా నర్సరీ నిర్వహిస్తూ సంపాదించడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు.

మహిళలు ఉన్నత స్థాయికి చేరాలి

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో వక్తలు



జిల్లా జడ్జిని సన్మానిస్తున్న సభ్యులు

ఖలీల్‌వాడి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు వక్తలు అన్నారు. జిల్లా కోర్టులోని సమావేశ హాల్‌లో నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా జడ్జి సునీత కుంచాల హాజరై మాట్లాడారు. మహిళలు ఉన్నత చదువులు చదివి శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కనకదుర్గ, ఆశా లత, శ్రీనివాస్, పద్మావతి, కుష్బూ ఉపాధ్యాయ, చైతన్య, మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, వసంతరావు, దీపక్, పిల్లి శ్రీకాంత్, కవితారెడ్డి, నీరజ, పరిపూర్ణారెడ్డి, రజిత, మానస, అపూర్వ, రమ, కల్పన, స్నేహ, అంజలి, న్యాయవాదులు పాల్గొన్నారు.

- **మహిళలు స్వయం శక్తితో ముందుకెళ్లాలి**

నిజామాబాద్‌సిటీ: మహిళలు స్వయం శక్తితో ముందుకెళ్లాలని సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మూడ్ శోభన్, బుర్రి ప్రసాద్, ఐద్వా సుజాత, పెద్ది వెంకట్ రాములు, ముక్కార్ లావణ్, తూట్కూర్ నర్సయ్య, శిర్ప లింగం, డాక్టర్ షాబుద్దీన్, మహిళలు పాల్గొన్నారు.

- **జర్నలిజం వృత్తిలో రాణించడం అభినందనీయం**



మహిళా జర్నలిస్టులతో డీఎంహెచ్‌వో రాజశ్రీ

నిజామాబాద్‌నాగారం: మహిళలు జర్నలిజంలో రాణించడం అభినందనీయమని డీఎంహెచ్‌వో బద్దం రాజశ్రీ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మహిళ దినోత్సవం కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం మహిళా జర్నలిస్టులను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, మహిళా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

- **భారతీయ సంప్రదాయాలను గౌరవించాలి**



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

ధర్పల్లి: ప్రతి ఒక్కరూ భారతీయ సంప్రదాయాలను గౌరవించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపాల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శారద, సరిత, నిహారిక సిబ్బంది పాల్గొన్నారు.

- **జేసీఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు**

నిజామాబాద్ నాగారం: జేసీఐ ఇందూరు, జేఏసీ క్లబ్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని లక్ష్మీనర్సింహనగర్ కాలనీలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జేసీఐ అధ్యక్షురాలు పి గౌతమి, జైపాల్ కాలే, లావణ్య, నయన్, యాదేశ్ గౌడ్, సుకన్య, లీల, రమాదేవి, రమ్య, వీణ పాల్గొన్నారు.

- **మహిళల ఆరోగ్యంపై అవగాహన**



డాక్టర్ ఉషతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నిజామాబాద్ అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మహిళలు, బాలికల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బండారు ఉషానవీన్ హాజరయ్యారు. మహిళలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, రంగరత్నం, వెంకటరమణ, నాగజ్యోతి, నరేశ్, సుధాకర్‌రావు, రజిత, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీకి టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ అందజేత



స్నేహసొసైటీ విద్యార్థులతో ఇక్కా ఫౌండేషన్, కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని స్నేహ సొసైటీ పాఠశాలకు కోరమండల్ కంపెనీ లిమిటెడ్, ఇక్కా ఫౌండేషన్ ప్రతినిధులు రూ. లక్ష విలువ చేసే టీచింగ్ లర్నింగ్ మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మురళీకృష్ణంరాజు, మానస, మహేశ్, శేషన్న, కిశోర్, సిద్ధయ్య, జ్యోతి, పి రాజేశ్వరి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గం ఏర్పాటు

సిరికొండ: బీజేపీ మండల నూతన కార్యవర్గాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతకుంట రామస్వామి, జిల్లా నాయకుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసినట్లు మండల అధ్యక్షుడు గుర్రపు సంజీవ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శులుగా బాపురావు, రాజేందర్, ఉపాధ్యక్షులుగా గంగామురళి, కార్తీక్, దేశ్యనాయక్, సురేశ్, కార్యదర్శులుగా పోతుగంటి సతీశ్, గంగాధర్, జింక రాజేందర్, సుమన్, అధికార ప్రతినిధిగా యెన్నం రంజిత్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కళ్యాణ్‌గౌడ్, శ్రీనివాస్, గంగాధర్, కాశీరాం, గంగారెడ్డియాదవ్, ప్రేమ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా సంద్ర శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఒడ్డెన్న, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా గోవింద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా ప్రభాకర్, యువ మోర్చా మండల అధ్యక్షుడిగా మధు, ప్రధాన కార్యదర్శులుగా విష్ణు, దాసు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా నవీన్, ప్రధాన కార్యదర్శిగా ఒడ్డెం భాస్కర్, ఉపాధ్యక్షులుగా బాలయ్య, రాజేశ్వర్‌ను నియమించినట్లు మండల అధ్యక్షుడు తెలిపారు.

వేగంగా పన్నుల వసూలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని పలుచోట్ల మున్సిపల్ అధికారులు శుక్రవారం పన్ను వసూలును వేగవంతం చేశారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు అందజేశారు. కొన్నేళ్లుగా పన్ను చెల్లించని ఏడు దుకాణాలను సీజ్ చేశారు. తనిఖీల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జన్ ఔషధి కేంద్రాలతో ఎంతో మేలు

- ఎంపీ ధర్మపురి అర్వింద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

నిజామాబాద్ నాగారం: జన్ ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతుండడంతో వారికి ఎంతో మేలు కలుగుతోందని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జన్ ఔషధి దివస్ సందర్భంగా శుక్రవారం నాందేవ్‌వాడలో ఉన్న జన్ ఔషధి కేంద్రాన్ని సందర్శించారు. జిల్లాలో మరిన్ని జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుకు తగిన సహాయం అందిస్తానన్నారు. నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుదీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, కిశోర్, కృష్ణ, బస్వాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని మించి మాట్లాడొద్దు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న బోధన్, రూరల్ ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డిలపై బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు సరైందని కాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. స్థాయిని మించి మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బోధన్, రూరల్ ఎమ్మెల్యేలపై బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని నాయకులు పేర్కొన్నారు.

విద్యతోనే ఉన్నతస్థాయికి చేరుకోగలం

నిజామాబాద్ రూరల్: విద్యతోనే ఉన్నతస్థాయికి చేరుకోగలమని షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ స్రవంతి అన్నారు. రూరల్ మండలం జెడ్పీహెచ్‌ఎస్ మల్లారం పాఠశాలలో షీ టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం షీ టీం కు సంబంధించిన స్టిక్కర్లను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూమాగౌడ్, హారతి, శ్రీకాంత్, ఫాతిమా మేరి, గంట్యాల ప్రసాద్, శ్రీనివాస్, అరుంధతి బేగ్, అనిత సాంసన్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్ సిటీ: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీటీయూ రమేశ్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం కుట్టేందుకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న డీఆర్డీవో సాయాగౌడ్

నిజామాబాద్‌అర్బన్: వచ్చే విద్యా సంవత్సరానికి స్కూల్ యూనిఫాం కుటేందుకు మహిళా సంఘాలు సిద్ధంగా ఉండాలని డీఆర్డీవో సాయాగౌడ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గతేడాది లాగే ఈ సారి కూడా స్కూల్ యూనిఫాంను మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, డీపీఎం సాయిలు, సంధ్యారాణి, ఏపీఎం రాజేందర్, రిసోర్స్ పర్సన్ మాధవి, పద్మ, సుజాత, మంజుల, మాధవి తదితులు పాల్గొన్నారు.

యశోదలో నోటి క్యాన్సర్‌కు సర్జరీ



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో జిల్లాకు చెందిన మధుకు నోటి క్యానర్సర్‌కు సర్జరీ చేసినట్లు స్థానిక ఆస్పత్రి అంకాలజిస్టు సీనియర్ సర్జికల్ సోమ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం నగరంలోని యశోద ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మధు లాంటి వ్యక్తులు చాలా మంది ఉన్నారని తగు జాగ్రత్తలు తీసుకుంటే నయమవుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ నర్సింహారెడ్డి, శ్రీరాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల నిరసన

నిజామాబాద్‌రూరల్: బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదురోజులు పనిదినాలు కల్పించాలని కోరుతూ ఎస్‌బీఐ ఉద్యోగులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఎస్‌బీఐ డీజీఎస్ ఎంవీ రమేశ్, గురునాథ్, ప్రమోద్‌కుమార్, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

ఒకే ఈతలో రెండు దూడల జననం



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని ద్రోణవల్లి కృష్ణవేణి శరత్‌బాబు దంపతుల పెంపుడు గేదె శుక్రవారం రెండు దూడలకు జన్మనిచ్చింది. రెండు దూడలు ఆరోగ్యంగా ఉన్నాయని వాటిని పరిశీలించిన పశువైద్య సిబ్బంది తెలిపారు.

అబలలదే అందె వేసిన చేయి

సిరికొండ: జీవకోటి పరిణామ వికాసంలో అబలలదే అందె వేసిన చేయి అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య అన్నారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులు 'హ్యాపీ ఉమెన్స్ డే' ఆంగ్ల అక్షరాల ఆకారంలో కూర్చొని శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లులో లోపాలను సరిచేయాలి



డిచ్‌పల్లిలో డప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: ఎస్సీ వర్గీకరణ బిల్లులో లోపాలు ఉన్నాయని వాటిని సరి చేసి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకుడు గంధమాల నాగభూషణం డిమాండ్ చేశారు. శుక్రవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి డప్పు నర్సయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లులో లోపాలు సరిచేయాలని డిమాండ్ చేస్తూ మాదిగల ఆత్మగౌరవ డప్పుల ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కిష్టయ్య, యమున, సత్తెక్క, సాయిలు, సురేశ్, పోషన్న, బక్కన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 ఛావా(హిందీ)-11.00.4.40.10.30; ఛావా(హిందీ)-1.45, 7.40

స్క్రీన్-2 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30; నారి(తెలుగు)-4.40; రా.. రాజా(తెలుగు)-10.30

స్క్రీన్-3 జిగేల్(తెలుగు)-11.00; కింగ్స్మన్(తెలుగు)-1.30, 7.30; రిటర్న్ ఆఫ్ డ్రాగన్(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఛావా(తెలుగు)-10.00; కింగ్స్మన్(తెలుగు)-1.20, 7.40; రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40

స్క్రీన్-2 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15; ఛావా(హిందీ)-1.30, 10.50; సివంగి(తెలుగు)-4.50; ఛావా(తెలుగు)-7.30

స్క్రీన్-3 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25; ఛావా(తెలుగు)-1.35; మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50; కింగ్స్మన్(తెలుగు)-10.45

స్క్రీన్-4 నారి(తెలుగు)-10.35; మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10; కోపమా(తెలుగు)-1.30; సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05, 10.30; రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20

లలితామహల్ సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు

దేవి మజాకా(తెలుగు)

నటరాజ్ రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్

విజయ్ ఛావా (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,800	వెండి(కిలో)	1,01,200
22 క్యారెట్స్	81,400		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్